క్లుప్తంగా

నేడు కల్యాణ మహోత్సవం

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలోని గోదా రంగనాథస్వామి వారి కల్యాణ మహోత్సవానికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రధాన పురోహితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు, హారతి, విశేషపూజలతో పాటు కల్యాణం జరిపించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

అపరిశుభ్ర వాతావరణంలో కేక్‌ల తయారీ..

రెండు బేకరీలకు జరిమానా

తుర్కయంజాల్: నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, బేకరీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. అపరిశుభ్ర వాతావరణంలో తినుబండారాలు, కేక్‌లను తయారు చేస్తున్న తుర్కయంజాల్‌లోని రెండు బేకరీలపై శుక్రవారం కమిషనర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి వారికి రూ.1000 చొప్పున జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రేషన్ షాపు ప్రారంభం



రేషన్‌షాపును ప్రారంభిస్తున్న సర్పంచ్ ధరణి శివశంకర్‌రెడ్డి

తలకొండపల్లి: మండల పరిధిలోని మెదక్‌పల్లికి మంజూరైన నూతన రేషన్‌షాపును శుక్రవారం సర్పంచ్ ధరణి శివశంకర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో రేషన్‌షాపు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని సర్పంచ్ అన్నారు. నూతన రేషన్‌షాపుతో ప్రజల కష్టాలు తొలిగి సకాలంలో రేషన్ సరుకులు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో నూతన డీలర్ అరుణమ్మ, ఉప సర్పంచ్ నరేష్, ఈశ్వర్‌గౌడ్, శంకర్, కిష్టమ్మ, రాజు, సత్యనారాయణ, రాములు, అంజయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ, ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం: రాష్ట్రోపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్‌ను ఇబ్రహీంపట్నంలో ఆర్డీఓ అనంతరెడ్డి శుక్రవారం విడుదల చేశారు. భవిష్యత్ తరాలకు ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఈసందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, తిరుమలేష్, శ్రీకాంత్, హలీం, బాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలనలో భాగంగా సమర్పించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ వందశాతం పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో ఆరు గ్యారంటీ స్కీంలకు గాను 7,056 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. వాటి ఆన్‌లైన్ పూర్తయ్యిందని తెలిపారు. 17వ తేదీలోపు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం గడువు విధించిన సంగతి తెలిసిందే.

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తాం

ఉద్యాన శాఖ అధికారి కనకలక్ష్మి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాడ్గుల: మండల పరిధిలో కోల్కులపల్లి రైతువేదిక వద్ద ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి కనకలక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో సుమారు 5,500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుచేసే లక్ష్యంతో ప్రణాళికను రుపొందించి ముందుకు పోతున్నామన్నారు. అందులో భాగంగా మాడ్గుల మండలంలో సుమారు 1500 ఎకరాలకు పైగానే సాగుచేస్తున్నట్లు తెలిపారు. ఈ పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు గాను సలహాలు, సూచనలు ఇచ్చేందుకు గాను ప్రత్యేకంగా ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. సాగును ప్రోత్సహించేందుకు ఆయిల్‌పామ్ తోటలకు 90 శాతం సబ్సిడీ మొక్కలను మరియు 80శాతం డ్రిప్ ఇవ్వడం జరిగిందని వివరించారు. డ్రిప్‌కు మాత్రం ఎస్సీ, ఎస్టీలకు 100శాతం రాయితీ మరియు ఐదెకరాల్లోపు రైతులకు డ్రిప్ సబ్సిడీ 80 శాతం ఇవ్వడం జరుతుందని పేర్కొన్నారు. ఎంపీటీసీ కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, ఫీల్డ్ ఆఫీసర్ విక్రం, రైతులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, నేతలు



తలకొండపల్లి: వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేవైఎం నేతలు

వివేకానందుడి ఆశయ సాధనకు కృషి

స్వామి వివేకానంద జయంతిని ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుడి ఆశయ సాధనకు కృషి చేయాలని, యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ప్రజాప్రతినిధులు కోరారు.

– సాక్షి, నెట్‌వర్క్



అబ్దుల్లాపూర్‌మెట్: వేడుకలో మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



కడ్తాల్: నివాళులర్పిస్తున్న సీఐ శివప్రసాద్, నాయకులు



తుర్కయంజాల్: చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అభివృద్ధి పనులు ప్రారంభం

మంచాల: ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. చీదేడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. బోడకొండ, ఎల్లమ్మ తండా, చెన్నారెడ్డిగూడ గ్రామాల్లో రూ.93 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆరుట్లలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్ ట్రెనింగ్ సెంటర్, తాగునీటి సరాఫరా ప్లాంట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా జాపాలలో జ్యోతిరావుపూలే విగ్రహం, మంచాలలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మంచాల తహసీల్దార్ కార్యాలయం వద్ద 37 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.

ప్రజాధనాన్ని దోచుకున్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేసిందన్నారు. ప్రతి వ్యక్తిపై రూ.7లక్షలకు పైగా అప్పులు చేసిందన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం దోచుకోవడం తప్ప చేసిందేమీలేదన్నారు. ప్రాణత్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకుపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజల అవసరాల దృష్ట వాటిని ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీపీ నర్మద, జెడ్పీటీసీ సభ్యురాలు మర్రినిత్యారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటప్రసాద్, వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వరరెడ్డి, ఆరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లమ్మ తండా సర్పంచ్ పద్మానాయక్, చీదేడ్ సర్పంచ్ రమాకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



తలకొండపల్లి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



కడ్తాల్: కేక్ కట్ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

తలకొండపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులు, ప్రయాణికులు, మహిళలు, చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, డిగ్రీ కృష్ణ, అజీం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దశరథం, నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జాహంగీర్ బాబా, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, చందోజీ మల్లయ్య, మల్లేశ్‌గౌడ్, వెంకటయ్య, యాదయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, అజ్గర్ అలీ, శేఖర్‌గౌడ్, రాజేశ్, శ్రీకాంత్, ప్రవీణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షితల ఊరేగింపు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండతండా, నుచ్చుగుట్టతండాలో శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన అయోధ్య అక్షితలను శుక్రవారం ఊరేగించారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణం నుంచి అక్షితలను తీసుకుని తండాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ చెక్కల నర్సింహ, బీజేపీ నాయకులు నర్సింహ, సాయి, రవిరాథోడ్, బాలు, చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోల్కులపల్లిలో..

మాడ్గుల: మండల పరిధిలోని కోల్కులపల్లి సర్పంచ్ బట్టు అనురాధ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి అయోధ్య అక్షితల వితరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో అక్షితల ఊరేగింపు నిర్వహించారు. భక్తులు వెంకన్న, మట్ట యాదయ్య, అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: ఊరేగింపులో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, నాయకులు

యువత రక్తదానం చేయాలి



ఆమనగల్లు: రక్తదానం చేస్తున్న అధికారులు

ఆమనగల్లు: యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. శిబిరంలో 110 మంది రక్తదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యాంసుందర్, ఎస్ఐ బల్‌రాం, ఏబీవీపీ నాయకులు రామకృష్ణ, శివ, శ్రీరామ్, భరత్, రేవంత్, మల్లేశ్, స్థానిక నాయకులు శ్రీశైలంయాదవ్, శ్రీకాంత్‌సింగ్, నర్సింహ, విజయ్‌కృష్ణ, వెంకటయ్య, రాజు, శ్రీను, మహేశ్, విజయ్,శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని బీజేపీ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ నాయిని సత్యనారాయణ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని వైష్ణవీ గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఆదిబట్ల మున్సిపల్ కౌన్సిలర్ రాములు, ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కరుణాకర్, నాయకులు.. సంజీవరెడ్డి, పృథ్వీ, సాయిచరణ్, జగదీశ్, మహేందర్, శివ, నవీన్, చరణ్, దినేష్, వినయ్, బీరప్ప, శ్రీరాములు, అనిల్, అరవింద్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ గోవింద్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ప్రతి వ్యాపార కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ గోవింద్ రెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నంలో వైద్యశాలలు, మెడికల్ హాల్స్‌తోపాటు రద్దీగా ఉండే త్రిశక్తి ఆలయ రోడ్డు, బృందావన్ కాలనీకి వెళ్లే రహదారి, మార్కెట్ యార్డు రోడ్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును శుక్రవారం ఆయన పరిశీలించారు. స్థానిక వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరి రక్షణకు సీసీ కెమెరాల నిఘా ఎంతో అవసరమన్నారు. వ్యాపారాలు చేసుకునే వారు తమతమ దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎస్ఐలు రామకృష్ణ, కృష్ణారెడ్డి, కే.బీ నాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఉమ్రా యాత్రికుడికి సత్కారం

ఆమనగల్లు: ఉమ్రా యాత్రకు వెళ్తున్న మహ్మద్ హిలాల్, గౌస్ మైనొద్దీన్‌ను ఆమనగల్లు పట్టణంలోని జామై మసీదులో శుక్రవారంను మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం నమాజ్ అన ంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు మాసూం, సభ్యులు ఆబేద్ హుస్సేన్, అలీబేగ్, సయ్యద్ ఖలీల్, ఖాదర్‌ఖాద్రీ నూరొద్దీన్, చోటేబేగ్, బాబా షర్ఫుద్దీన్, రజాక్, అఫ్జల్, జబ్బార్, సమద్, నయీం, ఖాదర్, జహంగీర్, రహీం, ఖురేషీ, ఆరీఫ్, పాషా, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

నాగోజీకి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగోజీకి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు జారీచేసినట్లు ప్రిన్సిపాల్ ప్రభు తెలిపారు. అదేవిధంగా భౌతిక శాస్త్రం బోధించే అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను పొందినట్లు చెప్పారు. వీరిరువురిని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

సర్పంచ్ కుమార్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కుమార్

తలకొండపల్లి: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం రూ.కోటితో గ్రామంలో నిర్మించిన వైకుంఠ దామం, డంపింగ్‌యార్డు, వాటర్ ట్యాంక్, గ్రామ ముఖద్వారం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర పలు అభివృద్ధి పనులను సర్పంచ్ కుమార్ ప్రారంభించారు. సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలోని అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూర్ చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూర్ చేసిన రూ.కోటి నిధులతోనే అభివృద్ధి పనుల నిర్మాణం చేపట్టి ప్రారంభిచుకున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు చేపట్టిన కారణంగా ఉత్తమ గ్రామ పంచాయతీ, దీన్ దయాల్ జాతీయ పురస్కార్ అవార్డు అందుకున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ మరళీధర్‌రెడ్డి, డాక్టర్ ప్రసాద్, సర్పంచ్ లలితారాజు, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు, కృష్ణవేణి, యాదగిరిగౌడ్, రాణి, రాజుయాదవ్, సునీత, శాంతి, దామోదర్ రెడ్డి, వెంకటేశ్, రామాకృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, జంగయ్య, రమేష్, నరేందర్, సత్తయ్య, అయ్యప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభం



తలకొండపల్లి: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: క్రీడలతో యువత మధ్య ఐకమత్యం పెరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో శుక్రవారం వీపీఎల్ (వెల్జాల్ ప్రీమియర్ లీగ్) 10వ క్రికెట్ టోర్నమెంట్‌ను శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం వాణరాసి వెంకటేశ్ సమకూర్చిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ఆర్గనైజర్స్ అబ్బాస్, రాము, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవి, ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ, వార్డు సభ్యులు విజయ్‌కుమార్, శ్రీరామ్, యాదయ్య, పెంటయ్య, విష్ణువర్ధన్ యాదవ్, వాణరాసి వెంకటేష్, ఆరీఫ్, అవినాష్‌గౌడ్, సుధాకర్, రాఘవే ందర్, విజయ్, శేఖర్, రషీద్, రాము, లింగం, కృష్ణ, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నక్కర్తమేడిపల్లిలో..

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లిలో శుక్రవారం ఎంఎస్‌పీఎల్ క్రికెట్ లీగ్ పోటీలను హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, గణేష్, శ్రీశైలం, నాగరాజు, జంగారెడ్డి, భాషా పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



విజేత జట్టుతో శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం చరికొండ పంచాయతీ పరిధిలోని బోయిన్‌గుట్టతండాలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ మేరకు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విజేతగా నిలిచిన చరికొండ జట్టుకు ప్రథమ బహుమతి, రన్నరప్‌గా నిలిచిన బోయిన్‌గుట్టతండా జట్టుకు ద్వితీయ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్, సతీశ్, మహేందర్, సోమ్లా, శ్రీను, బాలాజీ, శ్రీను, వినోద్, ఈశ్వర్, హన్యానాయక్, ప్రవీణ్, అంజినాయక్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం..

తలకొండపల్లి: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహ దారుడ్యం కలుగుతుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లిలో శుక్రవారం జీపీఎల్–4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, స్రశాంత్‌రెడ్డి, జంగయ్య, రమేష్, నరేందర్‌గౌడ్, శశిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.